తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
18 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# పాలకులు ఇవ్వరు..! ప్రతిపక్షం అడగదు..!!

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**దేవరకొండ, ఆగష్టు 17 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలోని ఆసరా పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డులో దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సభ నియోజకవర్గ స్థాయి సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.? వృద్ధుల పింఛన్‌ను రూ. 4000కి, వికలాంగుల పింఛన్‌ను రూ. 6000కి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా, కండరాల బలహీనత (మస్కులర్ డిస్ట్రఫీ)తో బాధపడేవారికి రూ. 15,000 పెన్షన్ ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వృద్ధులు, వికలాంగుల పట్ల ప్రేమ లేదని, అందుకే పింఛన్లు పెంచడం లేదని మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ?ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, నిత్యావసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో పాత పింఛన్లతో జీవించడం కష్టమని ఆయన అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, ప్రజాస్వామ్య పద్ధతిలో గద్దె దించటానికి వెనుకాడమని హెచ్చరించారు. సెప్టెంబర్ 9వ తారీకు హైదరాబాదులో జరిగే వికలాంగుల మహా గర్జనకు ప్రతి ఒక్కరు హాజరై హైదరాబాద్లో దిగ్బంధం చేసే విధంగా మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాశిం, జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్, కసిరెడ్డి చైతన్య రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు ఎరుకల రామేశ్వరి అన్ని మండలాల ఇన్చార్జిలు, కో ఇన్చార్జులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై మంత్రి పొంగిలేటి నేడు సమీక్ష

## సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే జారే



**చంద్రుగొండ, ఆగస్టు 17(జనంసాక్షి):**
ఈనెల 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం, బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవానికి విచ్చేయనున్నారు. దీనిని పురస్కరించుకొని రెవెన్యూ శాఖ,సమాచార పౌర శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రంలోనే చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామం ఇందిరమ్మ ఇళ్లను పరికట్టిన పూర్తి చేసుకొని మొదటి స్థానంలో నిలిచింది. సుమారు 50 ఏళ్లకు పైగా నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన పంచాయతీగా బెండాలపాడు నిలిచి నిర్మాణాలు సైతం త్వరితగతిన పూర్తి చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఆదివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ బెండలపాడులో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక తో పాటు ఏర్పాట్లను పరిశీలించారు. వడివడిగా హెలిప్యాడ్ సభాస్థలి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.



# పోరాట యోధుడికి కన్నీటితో ఘన నివాళి..








- ఉన్నది ఉన్నట్లుగా కుండబద్దలు కొట్టేలా మాట్లాడే వ్యక్తిత్వం గల మనిషి అయోధ్య - కూనం నేని
- నిబద్ధతకు నీతికి నిలువెత్తు నిదర్శనం అయోధ్య: బలరాం నాయక్
- రాజకీయ బిక్ష పెట్టింది అయోధ్య - పాయం వెంకటేశ్వర్లు
- అలుపెరగని పోరాట యోధుడు అయోధ్య. భాగం హేమంతరావు
- ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు - షాబీర్ పాషా

**మణుగూరు ఆగస్టు 17 (జనంసాక్షి):**
పేదవాడికి కేరాఫ్ అడ్రస్ గా ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి నడిచిన యోధుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి కోల్పోయామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు అన్నారు. ఆదివారం మణుగూరు లోని కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సంస్కరణ సభలో ఆయన పాల్గొని ముందుగా ఆయన చిత్రపటానికి కూనం నేని తోపాటు మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ , పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,కంట్రోల్ కమీషన్ సభ్యులు ఎండి మౌలాన, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు నివాళ్లర్పించారు.

సంస్మరణ సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ముక్కుసూటిగా ఉన్నది ఉన్నట్లుగా కుండబద్దలు కొట్టేలా మాట్లాడే వ్యక్తిత్వం గల మనిషి అయోధ్య లేకపోవడం చాలా విచారకరం. నల్గొండ జిల్లా నుండి ఇక్కడికి సామాన్య వ్యక్తిగా వచ్చిన ఆయన అనతి కాలంలోనే అసమాన నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఏ నాడు తన గురించి ఆలోచించుకోకుండా పేదలకు, బడుగు బలహీన వర్గాలకు, కార్మికులకు కర్షకులకు కోసం నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ చివరి శ్వాస వరకు ఎర్ర జెండా వదలని యోధుడు నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండాను భుజాన ఎత్తుకున్న కర్షక జీవి ఎరుపు రంగు లోనే గెలుపుందని ఎదురొడ్డి పోరాడిన మహాయోదుడు ఆఖరికి అదే ఎర్రజెండా కప్పుకుని మాయమై పోయారని కంటతడి పెట్టారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో భూస్వాములు నక్సలైట్లు భయపడకుండా ఎదురు నిలబడి నేనున్నానని భరోసా కల్పించిన ధైర్యశాలి అయోధ్య అన్నారు. ఎవరికి తలవంచక ఎదురు నిలబడ్డారని, నిర్భందాలు, దౌర్జన్యాలు, అన్యాయాలు, అక్రమాలను సైతం ఎదుర్కొన్నారని చెప్పారు. మైసా కొండయ్య, పాకాలపాటి పెద్దబ్బాయి, దాట్ల వెంకటేశ్వరబాబు వంటి నాయకులతో కలిసి ఈ ప్రాంతంలో ఎన్నో పోరాటాలు చేశారని, దమీందారీ వ్యవస్థకు ఎదురొడ్డి నిలబడి భూమిలేని పేదలకు భూములు పంచారని, నిరుపేదలకు అండగా ఉన్నారని, పోడుభూములకు పట్టాలు ఇప్పించే విషయంలోనూ, బిటిపిఎస్ నిర్వాసితులకు హేతుబద్ధమైన ప్యాకేజి ఇప్పించి నిర్వాసిత కుటుంబాల్లోని యువతకు ఉద్యోగాల కల్పనలో ఆయన చేసిన కృషి చిరకాలం గుర్తుండి పోతుందన్నారు. సిపిఐ తరుపున అనేక గ్రామాల నిర్మాణంలో అయోధ్య

మిగతా 2లో

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**చంద్రుగొండ, ఆగస్టు 17 (జనంసాక్షి):**
అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఈ రోజు గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన రూ. 6,45,500/- విలువైన చెక్కులను 20 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు, మధ్య తరగతి కుటుంబాలకు ఆరోగ్య పరంగా ఎదురయ్యే అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోంది. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలు విడుదలవుతూ వేలాది మంది ప్రాణాలను రక్షిస్తోంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వనమా గాంధీ, పర్సా వెంకటి, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పోరాట యోధుడికి కన్నీటితో ఘన నివాళి..

కీలక భూమిక పోషించారని, పార్టీ నిర్మాణంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణాన్ని భుజాన ఎత్తుకుని కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించిన మేధావి అన్నారు. పూర్వపు బూర్గంపాడు నియోజకవర్గం మొదలుకుని నేటి పినపాక నియోజకవర్గం వరకు ఎంఎల్ఎలను గెలిపించడంతో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు.

**నిబద్ధతకు నీతికి నిలువెత్తు నిదర్శనం అయోధ్య:**
దేశరాజకీయ అవసరాల దృష్ట్యా రెండు జాతీయ పార్టీలు కలిసి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పనిచేసే నిబద్ధత గల నేతని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. రాష్ట్రంలో సిపిఐ తో కాంగ్రెస్ పార్టీ పొత్తుపెట్టుకున్న ప్రతి సందర్భంలోనూ నిస్వార్ధంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన లేని లోటు కమ్యూనిస్టు పార్టీకి ఈ ప్రాంత పేద ప్రజలకు తీరనిదని, ఆయన చూపిన మార్గంలో తర్వాతి తరం ముందుకు సాగాలన్నారు. నిస్వార్థ సేవ చేసి పార్టీకి అండదండగా ఉండి నమ్ముకున్న వారికి న్యాయం చేసిన గొప్ప వ్యక్తి అయోధ్య అన్నారు.

**రాజకీయ రంగ ప్రవేశానికి ఆది గురువు అయోధ్యే:**
ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంత దూరమైనా ఎంతకాలమైనా గెలిచే వరకు పోరాడే దమ్మున్న నాయకుడు అయోధ్య అన్నారు. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి తనతో నా అనుబంధం మొదలైంది. తాను సిపిఐలోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని, తనను పార్టీలోనికి తీసుకొచ్చి రాజకీయ బిక్ష పెట్టింది బొల్లోజు అయోధ్యేనని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సుదీర్ఘ కాలం పాటు రాజకీయాల్లో కొనసాగడానికి కారణంగా అయోధ్య నేర్పిన రాజకీయ క్రమశిక్షణే అని, ఆయన లేడని మాట గుర్తుకొచ్చి పలుమార్లు కంటతడి పెట్టారు. విద్యార్థి, యువజన ఉధ్యమాల్లో ఆయన నేర్పిన పోరాట పటిమ ఎన్నటికీ మరువలేనిదని, తనతో కలిసి మొదలైన రాజకీయ ప్రస్థానంలో సైకిల్, మోటారు సైకిళ్లపై, కాలినడకల మధ్యసాగిందని, సొంత జీవితాన్ని ప్రక్కన పెట్టిన ఆయన అనునిత్యం ప్రజల కోసమే ఆలోచన చేసేవారని, తనకు కొన్ని సందర్భాల్లో నేర్పిన రాజకీయ పాఠాలు ఈ స్థాయికి ఎదగడానికి దోహదపడ్డాయని కంటతడి పెట్టారు. ఆయన లేరనేది జీర్ణించుకోలేని విషయమని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత భారతకమ్యూనిస్టు పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదే అయోధ్యకు ఇచ్చే ఘన నివాలి అని, ఈ ప్రాంతంలో సిపిఐకి, అయోధ్య కుటుంబానికి తాన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు.

**పేదల పెద్దన్న ఇకలేరు:భాగం హేమంతరావు**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా విలక్షణ రాజకీయాలు చేసి ఆ పదవికే వన్నె తెచ్చిన నాయకుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. జూలై నెలలో అశ్వారావుపేట కేంద్రంగా జరిగిన జిల్లా 3వ మహాసభల్లో ఆయన భావోద్వేగానికి లోనై ఆఖరి ప్రసంగం చేస్తూ యువత రాజకీయాల్లోకి రావాలని, పేదలు, కార్మికులు, కర్షకులకు అండగా నిలబడి ఎర్రజెండాను మరింత సగర్వంగా ఎగురనివ్వాలని సూచించారన్నారు. పినపాక నియోజకవర్గంలో పేదలు, కార్మికులు, కర్షకులు మెచ్చిన, నచ్చిన మనిషి అయోధ్యని ఈ ప్రాంత కమ్యూనిస్టు శిఖరంగా పార్టీని ముందుడి నడిపిన అయోధ్య భౌతికంగా మన మధ్య లేడంటే ఇప్పటికీ నమ్మలేకుండా ఉన్నామని, ఆయన వదిలి వెళ్లిన ఆశయాల సాధనకు
ప్రతీ ఒక్కరూ కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. రాజకీయ ప్రత్యేక అంశాల్లో పార్టీ ఇచ్చిన పిలుపును ఏ నాడు దిక్కరించలేదని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తుపాకీ తూటాలను సైతం లెక్కచేయని ధీరుడని, అవసరాన్ని బట్టి అఖిలపక్ష నేతలను సైతం ఏకం చేసి ప్రజా సమస్యలను తీర్చేవారన్నారు. సిపిఐ నిర్మాణంలో క్రీయాశీలకంగా వ్యవహరించే ఆయన ఎక్కడా రాజీపడలేదని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల సంబురాలను కళ్లారా చూడకుండానే అయోధ్య అమరుడయ్యారని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

**ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన నాయకుడు - ఎస్ సాబీర పాషా**
పేదల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య ఓ ఉద్యమ స్ఫూర్తి అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం రాజీలేని దోరణిలో సాగిందని, అధికారులను నిలదీస్తూ, వారి ఆగడాలను ఎండగడుతూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని చెప్పారు. ఆయన చేసిన అసమాన పోరాటాలు, త్యాగాలు ముందు తరానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన చూపిన బాటలో పయణిస్తూ సిపిఐ బలోపేతానికి ముందుకు సాగుదాం అన్నారు. పినపాక నియోజకవర్గ రాజకీయాలను కంటిచూపుతో శాశించే నిలువెత్తు శిఖరం, దిక్కార స్వరం ఇక కనబడుదు. వినబడుడూ అంటూ పలువురు చర్చించుకున్నారు.

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, డిసిసిడి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఐఎన్టియూసి నాయకులు పోటు రంగారావు, సిపిఐ నాయకులు ముత్యాలవిశ్వనాథం, మున్నా లక్ష్మీ కుమారి, టిడిపి, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, న్యూడెమోక్రసీ నాయకులతో పాటు పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కమటం వెంకన్న, రేసు ఎల్లయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, రావులపల్లి రవికుమార్, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, అనంతనేని సురేష్, జక్కుల రాంబాబు, సుధాకర్, రామ్ గోపాల్, రమేష్ తో పాటు మండే వీరహనుమంతరావు, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమ్రోసీ, మాస్లైన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ లో ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## ముత్యాలమ్మ దేవతకు శ్రావణమాస బోనాల సమర్పణ

**మునుగోడు ఆగస్టు17 (జనం సాక్షి):**
మునుగోడు మండల కేంద్రం రామకృష్ణపురంలో ముత్యాలమ్మ దేవతకు శ్రావణమాస బోనాలు డబ్బు సప్పులతో మంగళ వాయిద్యాల నడుమ మహిళలు నిష్టతో అమ్మవారికి నైవేద్యంతో వండిన బోనాలను సమర్పించి మొక్కు తీర్చుకున్న గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల బీసం గంగరాజు,ఈర్ల లింగస్వామి, కన్నెబోయిన చెన్నయ్య,గుండె శ్రీశైలం, బీసం రవికుమార్,బీసం నాగరాజు,బీసం జగదీష్, సతీష్,గుండె దినేష్,బండారు జంగయ్య,బండారు మల్లయ్య,బండారు నరసింహ,బండారు శ్రీనివాస్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## స్వర్ణ రథోత్సవానికి ప్రారంభించిన గుత్తా సురేందర్ రెడ్డి

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ స్వర్ణరథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ స్వర్ధ రథోత్సవానికి తిలకించడానికి భక్తులు వేలాదిమందిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నర్సింహా , సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్ , ఆర్యవైశ్య సంఘం నాయకులు , స్వర్ణ రథోత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

○ ప్రజల ఆనవాయితీ అంశాలకు సిపిఐ మద్దతు ○ జాతరలో పాల్గొనడం గొప్ప అనుభూతిని ఇచ్చింది ○ సిపిఐ నాయకులు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
రాష్ట్రంలో ప్రముఖమైన అతిపెద్ద ముత్యాలమ్మ జాతరలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ సిపిఐ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి దంపతులు, ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్ పాల్గొని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ హుజూర్ నగర్ ముత్యాలమ్మ జాతర చూస్తుంటే సామాజిక, సాంస్కృతిక ప్రాంతీయ ఏకత్వం కనిపిస్తుంది అన్నారు. అన్ని వర్గాల ప్రజలు జాతరలో పాల్గొనడం విశేషమని తెలిపారు. ప్రజల ఆనవాయితీ అంశాల పట్ల సిపిఐ మద్దతిస్తుందన్నారు. జాతరలో పాల్గొనడం



# ఘనంగా జరిగిన తమ్మడపల్లి బోనాల పండగ

- హాజరైన పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర నాయకులు..
- గాదె వెంకట్ రెడ్డికి శాలువాతో సన్మానం..



**మర్రిగూడ, ఆగస్టు 17 (జనంసాక్షి)**

నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ మండలం, తమ్మడపల్లి గ్రామంలో జరిగిన బోనాల పండుగ సందర్భంగా, పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర నాయకులు చల్లం బాలకృష్ణ ఆహ్వానం మేరకు, పిఆర్టియూ పత్రిక సబ్ ఎడిటర్ గాదె వెంకట్ తో పాటు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ రెడ్డి, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుంకిరెడ్డి జాన్ రెడ్డిలు బోనాల పండుగకు హాజరయ్యారు. బాలకృష్ణ ఆహ్వానాన్ని మన్నించి హాజరైన, గాదె వెంకట్ రెడ్డిని శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. అనంతరం మహిమ గల ముత్యాలమ్మ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు చేసి, ప్రజలు బాగుండాలని కోరుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో, పిఆర్టియూ యూనియన్ సమన్వయంతో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలని అమ్మవారిని కోరుకున్నారు. సాంప్రదాయాలు, భక్తి భావాలను ప్రజల్లో నాటుకుపోయే పండుగ బోనాల పండుగని, కుటుంబ సభ్యులు, దూరపు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఒక్క చోట కలిసి జరుపుకునే, విశేషమైన పండుగ బోనాల పండుగని అన్నారు. ఊరిని ఒక్కటి చేసే ఈ బోనాల పండుగ, తెలంగాణలో జోరుగా సాగుతాయని, ఆ అమ్మవారి దయవల్లే ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.

ఈ సంవత్సరం సకాలంలో వర్షాలుపడి, అన్నదాతకు అమ్మవారే అండగా ఉండాలని, కొత్త రోగాలు, అనారోగ్యాల భారీ నుండి ప్రజలను అమ్మ కాపాడాలని ఈ సందర్భంగా హాజరైన నాయకులు అమ్మవారి ముందు, ప్రజల బాగుకోసం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహ్మద్ రాజాక్, శ్రీశైలం, బొట్టు తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మాడ్గులపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):**

మండల%శీ%లోని పాములపహాడ్ గ్రామానికి చెందిన కోడదల నరసింహ కూతురి వివాహ%శీ% ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలోని కే ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది..ఈవివాహ వేడుక కు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే , బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ నల్లమోతు భాస్కర్ రావు హాజరై నూతనవధూవరులనుఆశీర్వదిం చారు.. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి, నరేందర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్, రాము, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బహుదొడ్డి స్వరాజ్యం అంతిమయాత్రలో ప్రముఖులు







**మునగాల, ఆగస్టు 17(జనంసాక్షి):**

కామ్రేడ్ బహుదొడ్డి స్వరాజ్యం(80) అంతిమయాత్రలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం జరిగిన కామ్రేడ్ బహుదొడ్డి స్వరాజ్యం అంతిమయాత్రలో పలువురు రాజకీయ ప్రముఖులైన మిర్యాలగూడ, కోదాడ మాజీ ఎమ్మెల్యేలు నల్లబోతు భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, మునగాల మాజీ ఎంపీపీ, సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, కట్టా సతీష్, పోటు పుల్లయ్య, పోటు వెంకట్రామయ్య, కామళ్ళ రత్నంరాజు, మల్రెడ్డి ప్రతాప్ రెడ్డి, గవిని శ్రీనివాస్ యాదవ్, ఉడుం కృష్ణ, ఎస్కే సైదా, మిట్టగణుపుల ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, వట్టేపు సైదులు, కొక్కిరేణి మాజీ సర్పంచులు ప్రభాకర్ రావు, రావులపెంట వెంకన్న, పోటు దుర్గారావు, మండల సిపిఎం పార్టీ నాయకులు నందిగామ సైదులు, హుస్సేన్, వి. సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు అశోక్, ధరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ బలం బలగం

### మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మాడ్గులపల్లి , ఆగస్టు 17 (జనంసాక్షి):

పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలే భారత రాష్ట్ర సమితికి బలం బలగం అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మాడ్గులపల్లి మండలం,పాములపహాడ్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కొడిదల నరసింహ కూతురి వివాహ%శీ% ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలోని కేఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగింది.. ఈ వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వివాహ వేడుకకు హాజరైన పాములపాడు గ్రామ భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావం రైతులు సాగు చేసిన పంట పొలాలు ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థి గెలిపించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, రాము, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ హాస్పిటల్ ఆస్పత్రులపై తనిఖీలేవి..?

- నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్ థియేటర్లు నిర్వహిస్తున్న పట్టింపు ఏది..
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు..

**తుంగతుర్తి ఆగస్టు 17 (జనంసాక్షి)**

ప్రవేట్ ఆసుపత్రులపై ఆజమాయిషి చేస్తూ నిరంతరం తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీల పట్ల నిర్లక్ష్యం చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో నిర్వహించే ఆర్ఎంపీ డాక్టర్లు వ్యవహార తీరు ఇష్టారాజ్యంగా మారింది. దీంతో వారు చేసే ఆగడాలకు పేదలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు .ఓ ఆర్ ఎం పి డాక్టర్ కొన్ని సంవత్సరాలుగా తుంగతుర్తి మండల కేంద్రంలో ఏకంగా సాయి బాలాజీ హాస్పిటల్ బోర్డు తగిలించి నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహిస్తూ డాక్టర్ గా అవతారం ఎత్తాడు. అతడు ఈనెల 15న ఓ గర్భిణీ స్త్రీకి చేసిన ఆపరేషన్ వికటించి మహిళా మృతికి కారకుడయ్యాడు . అర్హత లేని డాక్టర్లు ఆపరేషన్ చేసి పేద ప్రజల ప్రాణాలను హరిస్తుండడం పట్ల ప్రజల్లో పలు అనుమానాలకు తావిచ్చి నట్లయింది. ఆర్ఎంపీ డాక్టర్లు తమ క్లినిక్ లకు వచ్చిన రోగులకు ఫస్ట్ ఎయిడ్ చికిత్స చేసి పంపించాల్సిన వారు ఏకంగా హాస్పిటల్ అంటూ నేమ్ బోర్డు తలగించి ఏకంగా ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్ థియేటర్ నిర్వహిస్తూ ఆపరేషన్లు చేస్తుండడంతో జిల్లా వైద్యశాఖ అధికారులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు హడావుడి చేసే జిల్లా వైద్య అధికారులు మండలాల్లో ప్రైవేట్ డాక్టర్లు ఏకంగా ఆపరేషన్ థియేటర్ నిర్వహిస్తున్న విషయం వారికి తెలియదా అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వైద్య అధికారులు కేవలం పట్టణ ప్రాంతాల్లో ఉన్న హాస్పిటల్లో పై శ్రద్ధ చూపిస్తూ మండలాల్లో ఉన్న హాస్పిటల్లో పై దృష్టి సారించడం లేదు. దీంతో వీరి ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ముఖ్యంగా హాస్పిటల్ అనుమతి కావాలంటే తప్పనిసరిగా ఎంబిబిఎస్ గాని ఎమ్మెస్. ఎండి చదివి ఉండాలి. వారు దరఖాస్తు చేసుకుంటే అన్ని పరిశీలించి న పిదప వారి పేరు పైన హాస్పిటల్స్ తెరవడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. కానీ ఇవేమీ లేకుండా ఆర్ఎంపీ డాక్టర్లు ఏకంగా హాస్పిటల్ బోర్డు తలగించి ఆపరేషన్ థియేటర్ తో పాటు మెడికల్ షాపులు నిర్వహిస్తూ పేద ప్రజల ప్రాణాలను హరిస్తూ ధనార్ధన ధ్యేయంగా పనిచేస్తున్నారు. మరికొందరు




ఆర్ఎంపీ డాక్టర్లు తమ క్లినిక్ల దగ్గరికి వచ్చే రోగులను మంచి వైద్యం అందిస్తామని చెప్పి కమీషన్లకు కక్కుర్తి పడి పట్టణ కేంద్రాలకు తరలించి తమ జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలాల్లో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకొని పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి ప్రైవేట్ హాస్పిటల్ లపై తనిఖీలు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు









**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.మహిళా భక్తులు బోనంతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా, తమను కంటికి రెప్పలా కాపాడే ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో సుఖ సంతోషాలతో అందరూ వర్ధిల్లాలని భక్తులు వేడుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.శివసత్తుల నృత్యాలు, బోనాలు,భారీగా తరలి వచ్చిన భక్తులతో తాళ్లగడ్డ ప్రాంతమంతా సందడి నెలకొంది.అంతకుముందు జిల్లా ఎస్పీ కె.నరసింహ, డీఎస్పీ ప్రసన్నకుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య గౌడ్, కక్కిరేణి నాగయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పల్సా వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, అనంతుల యాదగిరి, బూర బాలసైదులు, చిరువెల్లి శబరి, చనగాని రాంబాబు గౌడ్, నర్సింగ్ నాగరాజు, ఎల్గూరి సైదులు, బొడ్డు సాయికృష్ణ, అనంతుల మల్లయ్య, అనంతల నాగరాజు, కక్కిరేణి శ్రీనివాస్, జెర్రిపోతుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## శివన్నగూడెంలో ఊర ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు

**మర్రిగూడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో ఊర ముత్యాలమ్మ బోనాల జాతర భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం గ్రామస్తులు సంప్రదాయంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలు మోసుకుంటూ ఊరంతా ఊరేగింపు నిర్వహించగా, యువతులు నృత్యాలతో పాల్గొన్నారు. జాతర సందర్భంగా డప్పు వాయిద్యాలు, హరికథలు, జానపద నృత్యాలు ప్రజలను అలరించాయి. గ్రామస్తులు ఉత్సవంలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు.





## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న దర్గాయి హరిప్రసాద్

**భువనగిరి, ఆగష్టు 17(జనం సాక్షి )** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ హైదరాబాదులో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ పాల్గొని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం జాతీయ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఢిల్లీ మాజీ మంత్రివర్యులు శ్రీ రాజేంద్రపాల్ గౌతమ్ ని, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం కార్యక్రమాల నివేదిక సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ప్రచార కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనాలని, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో శాయ శక్తుల పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులను ప్రభుత్వ పరంగా గుర్తింపు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

**చౌటుప్పల్ ఆగస్టు 17(జనంసాక్షి)** మండల పరిధిలోని స్వాములవారి లింగోటంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లికి ప్రజలు బోనాలు చెల్లిస్తుంటారు. తొలుత గ్రామ దేవత అయినటువంటి బొడ్రాయి దగ్గర కొబ్బరికాయ కొట్టుకొని అనంతరం ముత్యాలమ్మ తల్లి దగ్గర బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు యూరియా అందించడం లో పభుత్వం విఫలం

## సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి



**వేములపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):** రాష్ట్రంలో డిమాండ్ కంటే ఎక్కువగా మద్యాన్ని తయారు చేయించి ఏరులై పారిస్తున్న ప్రభుత్వం రైతులకుఅవసరమైనయూరియానుఅందించడంలో పూర్తిగా విఫలం చెందిందని సిపిఎం వేమనపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వానకాలం సీజన్ లో రైతులు సాగు చేసిన వరి పంటలకు అవసరమైన యూరియా అందించడం లో ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యమే నన్నారు. వరిపంటలువేగంగాపెరగడానికి పంట దిగుబడి రావడానికి ప్రధానమైన యూరియా లభించకపోవడంతోరైతులుఆందోళనచెందుతున్నా రన్నారు. విద్యుత్ బోరు బావుల సహాయం వరి నాట్లు వేసిన మెట్టపంటలు సాగుచేసిన రైతులకు అవసరమైన యూరియాను అందించ లేక ప్రభుత్వ యంత్రాంగం చేతులెత్తేసిందన్నారు. ఈ ఏడాది కావాల్సిన యూరియా వాడకాన్ని అంచనా వేయడం లో అధికారులు ప్రభుత్వం పూర్తిగా విఫలమైయ్యారని ఆయన మండిపడ్డారు. రైతులు వ్యవసాయ పనులువిడిచిపెట్టియూరియా కోసం తిరగాల్సిన దౌర్భాగ్యపరిస్థితినేడుతెలంగాణ రాష్ట్రంలో దాపురించిందన్నారు. మునపటిరోజులు తేస్తామని పదేపదే చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చింది యూరియా కోసం ఎదురు చూసే రోజులేనా అని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోడిరెక్క వెంకన్న, చల్లబట్ల ప్రణత్ రెడ్డి , వడ్డగాని సైదులుగౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):** శ్రావణమాసం వస్తే పండుగల సీజన్ ఆరంభమైనట్టే ఈ నెలలోనే బోనాల పండుగ, శ్రీకృష్ణుడి జన్మాష్టమి, వినాయక చవితి వేడుకలు కూడా నిర్వహిస్తూ ఉంటారు. శ్రీకృష్ణుడు జన్మించిన శుభదినమే జన్మాష్టమి. కృష్ణాష్టమి, గోకులాష్టమి కృష్ణ జయంతి కూడా అంటారు. దేశవ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి సంబరాలు చేసుకుంటారు. ముఖ్యంగా మహిళలు పిల్లలు సంబరాల్లో మునిగితేలుతూ ఉంటారు. శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాతఊరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, గుమ్మడవల్లి, పరిసర ప్రాంత గ్రామాలలో ఉట్లు కట్టి ఉపవాస దీక్షతో ఉన్నటువంటి యువకులు, ఉత్సాహవంతులు శ్రీకృష్ణుని వేషాధారణలో అలంకరించుకొని ఆలయం వద్ద స్తంభాలకు కట్టినటువంటి ఉట్టిని గురిగిని డబ్బు చప్పుళ్ల మధ్య చిన్నారులు వీణ కర్రతో ఉట్లు కొట్టారు. అనంతరం వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కులమతాలకు అతీతంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, పసునూరి యుగేందర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, బూడిద వెంకటయ్య, బోడ యాదగిరి, బోడ కుమార్, మాజీ సర్పంచులు పంగ మల్లయ్య, బోడ యాదయ్య, ఆదిరాల రాము, ముక్కమల్ల రాజలింగం, పంగ యాదయ్య, బచ్చనబోయిన శ్రీనివాస్, యాదయ్య కమ్మరి ఆంజనేయులు, పంగ లాలయ్య బొడ్డుపల్లి లాలయ్య, పంగ బలరాం, కాసర్ల గోవర్ధన్, పంగ మల్లేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి నరసింహ, షేక్ జహంగీర్, బొడ్డుపల్లి శ్రీశైలం, బొడ్డుపల్లి రామకృష్ణ, బోడ శంకర్, పంగరాము, వెంకటయ్య, బోడ నరసింహ మహిళలు, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అనుమతులు లేని ప్రవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకుంటాం

- మృతికి కారకుడైన ఆర్ఎంపీ డాక్టర్ పై చట్టరీత్యా చర్యలు
- నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేస్తాం
- లింగ నిర్ధారణ చేసి బ్రూన హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు
- గుండ గాని శ్రీనివాస్.. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్



**తుంగతుర్తి ఆగస్టు 17 (జనంసాక్షి)** రాష్ట్రంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై ముమ్మరంగా తనిఖీలు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ గుండగాని శ్రీనివాస్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సాయి బాలాజీ ఆస్పత్రిలో శనివారం 26 సంవత్సరాల గర్భిణీ మహిళా అబార్షన్ చేయడం వల్ల మృతి చెందిన సంఘటనపై ఆసుపత్రిని సందర్శించి విలేకరుల సమావేశం లో మాట్లాడారు ఈ సంఘటన సుమోటోగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తీసుకుందని అన్నారు. దీనిపై దర్యాప్తు జరిపి సంఘటనకు బాధ్యులైన ఆసుపత్రితో పాటు సంబంధిత ఆర్.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వైద్యశాలలో గర్భిణీ మహిళ మృతి చెందిందని తమకు వివిధ మీడియాల ద్వారా తెలిసిందని విషయాన్ని పరిశీలించడానికి తాము రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అన్ని అర్హతలు ఉన్న వైద్యులు చేయాల్సిన వైద్యాన్ని ఎలాంటి అర్హతలు లేని వారు నిర్వహించడం ఎంత మాత్రం సహించరాని. విషయమని అన్నారు ఇలాంటి వారి చేతుల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తాము రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 500 మంది నకిలీ డాక్టర్లపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సంఘటనపై తాము సమగ్ర దర్యాప్తు జరిపి సంఘటనకు బాధ్యుడైన నకిలీ డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపడతామని అన్నారు నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు. భ్రూణ హత్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పమన్నారు. ఎంబిబిఎస్ చదివి మెడికల్ కౌన్సిల్లో గుర్తింపు పొందిన వైద్యులే వైద్యం చేయాలన్నారు. ఇలాంటి అనుమతి లేని ఆసుపత్రులను డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ చేసి సీజ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి ఆసుపత్రులు ఇంకా ఎన్ని ఉన్నాయో తాము పరిశీలిస్తామని తెలిపారు. సంఘటన జరిగిన సాయి బాలాజీ ఆసుపత్రి లో ఏ విధమైన వైద్యం జరుగుతుందో పరిశీలించాల్సి ఉందని త్వరలో అన్నింటిని పరిశీలిస్తామని అన్నారు. ఇలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ వెంట తెలంగాణ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ విష్ణు ఉన్నారు

## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి ఊర బోనాల ఉత్సవాలు



**మర్రిగూడ, ఆగస్టు 17 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం లోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఊర బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి హాజరై అమ్మవారికి బోనం సమర్పించి బొడ్రాయి మరియు ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్సావాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అమ్మవారి బోనాలను ఊరేగింపుగా గ్రామ వీధులలో తిప్పుతూ పోతారాజుల నృత్యాలతో అంగరంగ వైభావంగా అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమం లో పందుల పాండు గౌడ్, జంగయ్య, లింగయ్య గౌడ్, కారింగు నర్సింహ, జావేద్, సైదులు, మరియు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లికి ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ బూర సుష్మరాణి బాల సైదులు గౌడ్ నివాసం నుండి బోనమెత్తి అనంతరం దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు, గౌడ పెద్దలు, పూజారులు ఘనస్వాగతం పలికి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నిమ్మల



శ్రీనివాస్ గౌడ్,పుట్ట కిషోర్,జీడి బిక్షం,ఆకుల లవకుశ,సవరాల సత్యనారాయణ, దేవాలయ కమిటీ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, కక్కిరేణి నాగయ్య గౌడ్,రాపర్తి శ్రీనివాస్, పల్సా వెంకన్న, ఏలుగురి రాంబాబు, కక్కిరేణి ఆనంద్,రాపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విలియం కేరి 264వ జయంతి వేడుకలు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ కేంద్రం బేతెస్ధ మినిస్ట్రీస్ క్యాంపస్ శాంతినగర్ నందు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో విలియం కేరి 264వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్,చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు పాల్గొని వారి సేవా కొరకు ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ విలియం కేరి 1793 నవంబర్ 17న కలకత్తాకు ఇంగ్లాండ్ నుంచి చేరుకున్నారని అన్నారు. ప్రముఖ ఆంగ్ల నాటక రచయిత, కవి, సమాజవాది భాషానువాది, బహుభాషా వేత్త, విద్యావేత్త విలియం కేరి అని కొనియాడారు. తెలుగుభాషకు ఎ గ్రామర్ ఆఫ్ ది తెలింగ లాంగ్వేజ్' అనే పేరుతో 1814లో ఇంగ్లీషు వ్యాకరణం రచించిన వ్యక్తి అని, ఆంగ్లంలోకి రామాయణాన్ని అనువదించాడని తెలిపారు. ఆధునిక మిషనరీ ఉద్యమ పితామహుడు బైబిల్ ను అవపోసన పట్టిన బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. బైబిల్ ను 40 దేశ భాషల్లోకి అనువదించిన మహనీయుడన్నారు. భారతదేశంలో క్రీస్తు సువార్తను చాటించిన విదేశీ మిషనరీలో అగ్రగన్యుడని తెలిపారు. రాజా రామ్మోహన్ రాయ్ తో అనేక దురాచారాల నిర్మూలన కృషి చేశారన్నారు. భారత దేశ ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్ధం ఆరు రూపాయల స్టాంపును విడుదల చేశారన్నారు. ఎన్నో సేవలు అందించిన గొప్ప దైవజనుడని,నేటి క్రైస్తవ సమాజానికి ఎంతో ఆదర్శనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.కోర్నెలి పాల్, బ్రదర్ కె అపోలో, పాస్టర్ యం రూబెన్, పాస్టర్ ఆర్ ప్రేమ్ సాగర్, పాస్టర్ కొమ్ము హెూసన్నా తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా శాగ చంద్రశేఖర్ రెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన పంతంగి గ్రామ బిజెపి నాయకులు..

**చౌటుప్పల్ ఆగస్టు 17 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన శాగ చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక కావడంతో ఆ గ్రామానికి చెందిన బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు షాగా చంద్రశేఖర్ రెడ్డి నీ ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన యువకుడు బా జాపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అవడం తమ గ్రామానికి గర్వ కారణం అని అలాగే కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తామని..తమ గ్రామం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శాఖ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించిన పంతంగి గ్రామ బిజెపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ఆయన పేరు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ బిజెపి నాయకులు వారు కూడా మునుముందు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో అంతటి వేణు మార్గం నగేష్ కడగంచి తిరుమలేష్ దయ్యాల సురేష్ పంతంగి రవి చారి శాగ రాజేందర్ గార్దుల నరేష్ భారతరాజు వెంకటేష్ సప్పిడి మల్లారెడ్డి బొడిగె నవీన్ కొత్త నవీన్ గుండె పురం శివాజీ బాతరాజు సాయి బోడిగే శివ

# కూలీల కొరత.. ప్రత్యామ్నాయ మార్గాలు



**కోదాడ, ఆగస్టు 17 (జనంసాక్షి):**
వ్యవసాయ రంగంలో ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కూలీల కొరత .గ్రామాలలో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆగస్టు చివరి వరకు వరి సాగు నాట్లు పూర్తి చేయుటకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది కూలీల కొరత ఎక్కువగా కనబడుతుంది.. వరి నాట్లు వేయుటకు ఎక్కువ సమయం పట్టవచ్చు ! రైతాంగం ప్రత్యా మ్నాయ మార్గాలను ఎంచుకుంటుంది. రైతులు ఈ సీజన్ లో డ్రమ్ సీడర్ పద్ధతి, విత్తనాలను వెదజల్లే పద్ధతులను అవలంబిస్తున్నారు. వ్యవసాయ శాఖ కూలీల కొరత నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పిస్తే రైతాంగం ఈ పద్ధతులను అవలంబించడానికి అవకాశం ఉంది.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్..

**గుర్రంపోడు:ఆగస్టు 17 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బల్గూరి లక్ష్మయ్య-లక్ష్మమ్మ దంపతుల కుమారుడు శివ గౌడ్-పావని ల వివాహ మహోత్సవం ఆదివారం ధర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని కూసం ఉపేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీ టీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అయితగోని శంకర్ గౌడ్,ఆవుల వెంకన్న యాదవ్,కాంగ్రెస్ మండల నాయకులు బల్గూరి నగేష్ గౌడ్,సద్గుణా చారి,శ్రీధర్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జాంబవంత యూత్ క్లబ్ అధ్యక్షునిగా మల్లికార్జున్



**తుంగతుర్తి ఆగస్టు 17 (జనం సాక్షి)**
తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి జాంబవంత యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఆదివారం తడకమళ్ళ మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాంబవంత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊర రామమూర్తి యాదవ్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని



ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలతో సకాలంలో వర్షాలు పడ్డాయని, అమ్మ దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో దేవాలయ మరింత అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా పట్టణంలోని 29వ వార్డు నుండి శివసత్తుల నృత్యాలతో మహిళా భక్తులు బోనాలతో భారీగా తరలివచ్చారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. భక్తుల పాలిట కొంగు బంగారమైన ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రతి ఏడాది తమ వార్డు నుండి ఘనంగా బోనాలతో అమ్మవారి దర్శనానికి వస్తున్నట్లు తెలిపారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ నాగరాజు, గోపగాని నాగరాజు, నర్సింగ్ మల్సూర్, రాపర్తి శ్రీను, కుంచం గోపమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాల అభివృద్ధి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సూర్యాపేటలో ఉన్న ఆలయాలు అభివృద్ధి చెందాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 30 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఈ దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకునే వారని తెలిపారు. దానిలో భాగంగా దేవాలయానికి సిసి నిర్మాణం చేయాలని కమిటీ సభ్యులు అడగగా 12 లక్షల నిధులతో ఆలయంలో సీసీ నిర్మాణం జరిగిందని తెలిపారు. శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. 2026లో జరిగే బోనాల పండుగకు దామోదర్ రెడ్డి వస్తారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య గౌడ్ ఇంటి నుండి దేవాలయం వరకు భక్తులతో కలిసి బోనాలతో వచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,ఆలేటి మాణిక్యం, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

❑ కనీస వేతనం 26,000 ...గుర్తింపు కార్డులు ఇవ్వాలి ❑ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

**మర్రిగూడ, ఆగస్టు 17 (జనంసాక్షి)**

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి అని గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ...గుర్తింపు కార్డులు ఇవ్వాలి జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.మర్రిగూడ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ . సిఐటియు.మండల కమిటీ సమావేశం రామావత్ రాజు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులకు సంవత్సరానికి రెండు జతలబట్టలు ఇవ్వాలని శానిటైజర్స్ బ్లౌజులు బూట్లు.గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని



ఆయన అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా ఏడవ మహాసభ 20.08.2025 బుధవారం.కనగల్లు మండల కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా మర్రిగూడ మండలం నుండి పదిమంది డెలిగేషన్ ప్రతినిధులను పంపించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. జిల్లా మహాసభను జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్ఫోజ్ రామలింగాచారి యూనియన్ మండల నాయకులు ఊర్పక్క లింగయ్య జిల్లా అమృత ఏరుకొండ రాఘవేంద్ర ఒంపు ముత్తమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.







హుజూర్ నగర్ లో ముత్యాలమ్మ జాతర దృశ్యాలు

# సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్‌కి సూర్యాపేట జిల్లా యువకుడు ఎంపిక

**మేళ్లచెరువు జనంసాక్షి**



సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్%-%2025 పోటీల్లో సూర్యాపేట జిల్లా యువకుడు చోటు దక్కించుకున్నాడు. మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన రాగుల నరేష్ యాదవ్ అక్టోబర్ 8 నుంచి 18 వరకు అమెరికాలో జరగనున్న ఈ పోటీల్లో భారత జట్టులో భాగమవుతున్నాడు. జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ప్రదర్శన ఆధారంగా పారా ఒలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా రాగుల నరేష్ ను అధికారికంగా ఎంపిక లేఖ జారీ చేసింది. 2014లో చైనాలో జరిగిన వరల్డ్ పారా బీచ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని భారత జట్టును రెండో స్థానంలో నిలిపిన నరేష్ ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ పతకాలను సాధించాడు. మన తెలంగాణ యువకుడు ప్రపంచ వేదికపైకి వెళ్తుండటం గర్వకారణమని క్రీడా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, పలువురు క్రీడాకారులు అభినందిస్తున్నారు.

# ఆర్థిక సాయం

**చందంపేట ఆగష్టు 17(జనం సాక్షి)**



చందంపేట మండలం పొగిళ్ల గ్రామానికి చెందిన జటావత్ పర్మ కు బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్ 10 వేలు ఆర్థిక సహాయం గా అందించారు. పర్మ అనారోగ్యం కారణంగా బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని అభిషేక్ నాయక్ ఏన్ టి ఆర్ నగర్ హైద్రాబాద్ లో నివాసం ఉంటున్నా. దగ్గరికి వెళ్ళి జటావత్ పర్మ ను పరమర్శించారు అనారోగ్యంతో బాధ పడుతూ ఉన్నా. పర్మ కుటుం బానికి అండగా ఉంటానని అధైర్యపడవద్దని వారి ధైర్యం చెప్పారు.

# ఎల్లమ్మ అమ్మవారికి భక్తుల రద్దీ

**కనగల్, ఆగస్టు 17 (జనం సాక్షి)**



శ్రావణమాసం చివరి ఆదివారం

ధర్వేశి పురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయము వద్దకు ఆదివారం రోజు శ్రావణమాసం చివరివారం కావడం భక్తుల రద్దీ పెరిగింది.భక్తులు మొదటగా పసుపు కుంకుమలతో బోనాలను అలంకరించి డబ్బు చప్పుళ్లతో ఆలయం వద్ద చేరుకొని మూడుసార్లు ఆలయ ప్రదక్షణ చేసి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తులు కుంకుమార్చన పూజలు నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# పట్టణంలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర

**హుజూర్ నగర్, ఆగస్టు 17 (జనంసాక్షి):**



హుజూర్ నగర్ లో మూడురోజులు కొనసాగే బోనాల జాతరలో భాగంగా మొదటిరోజు ఆదివారం ఉదయం 6 గంటలకు ఊరచెరువులో ఉన్న (పెద్ద) ముసలి ముత్యాలమ్మ తల్లికి నూతన పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలలతో అలంకరించి కమిటీ తరుపున దూప దీప నైవేద్యము (భోనం) హారతులతో వేధమూర్తులైన అర్చకులతో నిర్వహించారు. ముత్యాలమ్మ అమ్మవారు 2005 సంవత్సరంలో కేవలం 48 రోజులలో భక్తులచే గుడినిర్మాణం చేయించుకున్న తల్లి. ఆ తల్లి కృప అందరిపై ఉండాలని ఆయురారోగ్యాలతో కాపాడాలని ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ వేడుకుంటుంది.



ప్రజలందరూ బోనాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ప్రభలు కట్టుకొని గుడి చుట్టూ తిరిగి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. పోలీసు వారు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కమిటి వారు గుడి వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా తమ మొక్కులు చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# దెందుకూరులో రేషన్ కార్డులు గోడ గడియారాల పంపిణీ

**మధిర, ఆగస్టు 17 జనం సాక్షి**

మధిర మండలం దెందుకూరు గ్రామంలో గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ అధ్యక్షతన రేషన్ కార్డులు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్ర పటం ఉన్న గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరాయంగా జరుగుతుందని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా ఉండాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి అందరు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖపూట్లరాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐతం ప్రసాద్ యడ్లపల్లి సంగయ్య యడ్లపల్లి వీరయ్య కపిల్ వాయికృష్ణ పమిడి కృష్ణ పగిడిపల్లి సంజీవరావు చల్ల రామారావు బాజా నరసింహారావు చల్ల శ్రీనివాసరావు బిట్టు రామారావు పగిడిపల్లి కిషోర్ కిలారి వెంకటేశ్వరరావు షేక్ హుస్సేన్ పమిడి సూరయ్యగారు ముప్పసాని లక్ష్మణరావు మగినం అప్పారావు దొంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కొండగడుపుల ప్రశాంత్



**తుంగతుర్తి ఆగస్టు 17 (జనంసాక్షి)**

తుంగతుర్తి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కొండగడుపుల ప్రశాంత్ ఎన్నికయ్యారు ఈ మేరకు ఆదివారం జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో ఆయన ఎన్నికయ్యారు. ఈయన వరుసగా మూడోసారి ఎన్నిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఉపాధ్యక్షునిగా తడక మల్ల మహేష్,మల్లెపాక సైదులు, ప్రధాన కార్యదర్శిగా బంగారి మనోజ్,కోశాధికారిగా మల్లెపాక అజిత్,సహాయ కార్యదర్శిగా మరికంటి హరేంద్ర,గేమ్స్ సెక్రటరీగా బొంకురి సాయి తేజ,సాంస్కృతిక కార్యదర్శిగా కత్తుల నరేందర్,పాల్వాయి సందీప్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిటీని అభినందనలు తెలియజేశారు.



# కోళ్ల వాహనాన్ని ఢీకొన్న లారీ

## ఒకరు మృతి

**చందంపేట ఆగష్టు 17(జనంసాక్షి)**

చందంపేట మండలం పోలే పల్లి సమీపంలో వెళ్తున్న లారీ నీ ఢీ కొని ఒకరు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి డిండి నుండి దేవరకొండ వైపు వస్తున్న ఏపీ04టీవీ2959 నంబర్ గల వరి ధాన్యం లారీ.పొల్లే పల్లి నుండి దేవరకొండ వైపు వస్తున్న ఏపీ06యువి1054 నంబర్ గల డిసియం వాహనం డ్రైవర్ కుంటిగోర్ల సైదులు పొల్లేపల్లి గ్రామం భారత్ పెట్రోల్ బంక్ వద్ద తన వాహనాన్ని అతి వేగంగా నడిపి నిర్లక్ష్యంగా వరి ధాన్యం లారీ నీ వెనుక నుండి ఢీ కొట్టారు. భూతం లింగయ్య (45) గుర్రంపోడ్ మండలం.జిన్నె చింత గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వడ్లమల్ల రాఘవేందర్ మరియు డ్రైవర్ సైదులు కి గాయాలయ్యాయి. రాఘవేందర్ గుర్రంపోడు మండలం జిన్నె చింత గ్రామానికి చెందిన వారుగా. డ్రైవర్ సైదులు వద్దిరెడ్డి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. వెంటనే పోలీసులు గాయపడిన వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భూతం లింగయ్య ఇందిరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు మృతునికి కొడుకు అఖిల్(16) కూతురు నిఖిత (17)ఉన్నారు.

# గుండెపోటుతో సిపిఐ నేత మృతి

## నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు



**ఖమ్మం రూరల్, ఆగస్టు 17:(జనం సాక్షి)**

రూరల్ మండలం ఎంవి,పాలెం గ్రామానికి చెందిన సిపిఐ మండల సమితి సభ్యుడు కొత్తకొండ రవీందర్(45) గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుడికి భార్య ,ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రామ్మూర్తి, బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణ కుమార్, జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, లింగా వెంకటనారాయణ, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , సహాయ కార్యదర్శి బానోతు రామ్మూర్తి , మండల సమితి సభ్యులు పాసంగుల చంద్రరావు, ఏలూరి భాస్కర్ , వెన్నం భాస్కర్, పగిళ్ల వీరభద్రం ,ఆరంపుల సైదులు, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్ , సిపిఎం జిల్లా నాయకుడు నంద్ర ప్రసాద్, ఎంఎల్ పార్టీ నాయకులు దొండేటి సత్యం, మందడపు వెంకటరమణ, టీఆరెస్ నాయకులు మట్ట వెంకటేశ్వర్లు , బానోత్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్ నగర్, ఆగస్టు 17 (జనంసాక్షి):**

ముత్యాలమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ముత్యాలమ్మ పండగ జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణ ప్రజలపై ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సైదిరెడ్డిని సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండా హరీష్, మఠంపల్లి మండల అధ్యక్షులు వెంకటశివ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకొని రైల్వే కి ఆదాయాన్ని పెంచాలి

**నాగులవంచ రైల్వే స్టేషన్ నూతన రైల్వే టికెట్ కౌంటర్‌ను ప్రారంభించిన ఖమ్మం రైల్వే కమర్షియల్ సూపర్వైజర్ శ్రీనివాసులు**

**చింతకాని , ఆగష్టు 17 (జనంసాక్షి)**

చింతకాని మండల పరిధిలోని నాగులవంచ రైల్వే స్టేషన్ యందు నూతనంగా రైల్వే టికెట్ కౌంటర్ ను ఖమ్మం రైల్వే కమర్షియల్ సూపర్వైజర్ శ్రీనివాసులు ప్రారంభించారు చుట్టుపక్కల గ్రామాలైన పాతర్లపాడు నాగులవంచ రైల్వే కాలనీ రామాపురం తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు రైతులు కూలీలు విద్యార్థులు ఉద్యోగులు ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని టిక్కెట్లు తీసుకోవడం జరిగింది నాగులవంచ స్టేషన్ రద్దును ఉపసంహరించుకొని యధావిధిగా స్టేషన్ కొనసాగింపునకు ఉత్తర్వులు ఇచ్చిన చీఫ్ కమర్షియల్ మేనేజర్ కి రైల్వే అధికారులకు హర్షం వెలిబుచ్చడం జరిగింది అలాగే ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వెళ్లేటువంటి ప్రయాణికులు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకొని వెళ్లవలసిందిగా అభ్యర్థించినారు విజయవాడ వెర్రుపాలెం మధిర బోనకల్ చింతకాని ఖమ్మం డోర్నకల్ కొత్తగూడెం తదితర ప్రాంతాలకు వెళ్ళేటటువంటి వారు తప్పనిసరిగా టికెట్లు తీసుకొని రైల్వే కి ఆదాయాన్ని పెంచి మన స్టేషన్ను మనందరం కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది ఈ స్టేషన్ యధావిధిగా కొనసాగించుటకు వివిధ రూపాలుగా నిరసనలు చేసి రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దీనిని పునః ప్రారంభించిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతాభివందనములు అలాగే ఈ స్టేషన్ యొక్క ఆవశ్యకతను పత్రికల ద్వారా అధికారులకు తెలియజేసిన మండల పత్రిక విలేకరులకు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అలాగే నాగులవంచ రైల్వేస్టేషన్లో రాత్రి కరెంటు సౌకర్యం కల్పించాలని రాత్రి ప్యాసింజర్, ఉదయం 6:30 గంటలకు వచ్చే ప్యాసింజర్ని కూడా పునరుద్ధరించాలని స్టేషన్ కు బుకింగ్ క్లర్క్ని నియమించాలని కోరుతూ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఖమ్మం వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి బసవయ్య టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ రామాపురం సర్పంచ్ తొండపు వేణు అలాగే నాగులవంచ పెద్దలు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

